విద్యారంగానికి 25 శాతం నిధులు కేటాయించాలి

షాద్‌నగర్, నవంబరు 16, ప్రభాతవార్త: ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి బడ్జెట్‌లో కనీసం 25 శాతం నిధులు కేటాయించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటప్ప డిమాండ్ చేశారు. విద్యారంగం పట్ల ప్రభుత్వాల చిత్తశుద్ధి బడ్జెట్ కేటాయింపుల్లోనే స్పష్టమవుతుందని అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల టీఎస్‌యూటీఎఫ్ మహాసభలు నవంబర్ 15న స్థానిక విద్యాశాఖాధికారి కార్యాలయ హాలులో జె. లక్ష్మీ మ్మదేవమ్మ అధ్య క్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకటప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొత్తం బడ్జెట్‌లో విద్యారంగానికి 2.6 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 8.6 శాతం మాత్రమే కేటాయించడం ద్వారా ప్రభుత్వ విద్యారంగం ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలంటే బడ్జెట్ కేటాయింపులు గణనీయంగా పెంచాలని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు తమ సమయాన్ని పూర్తిగా విద్యార్థులకు బోధించడానికే కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బోధనేతర పనుల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలని కోరారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పీఆర్సీ ప్రకటిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని గుర్తుచేస్తూ, మూడేళ్లు కావస్తున్నా ఇప్పటివరకు పీఆర్సీ ప్రకటించకపోవడం నిరక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉపాధ్యాయులు ఆందోళన బాట పట్టకముందే ప్రభుత్వం వెంటనే పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని, పెండింగ్ డీఏలు, విశ్రాంత ఉద్యోగుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని వెంకటప్ప సూచించారు. మహాసభలకు ముందు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఉన్న స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 202627 సంవత్సరానికి ఫరూఖ్‌నగర్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా నర్సింహులు, దుర్గారావు, జ్యోతి రత్నం, రాజశేఖర్, సురేందర్, వి. బ్రహ్మాచారి, బి. సమత, శివకుమార్, శివలీల, కవిత, మంజుల ఎన్నికయ్యారు.



పండుటాకులకు నిరాశేనా!



19 నుంచి కొత్త లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర వర్గాలకు మంజూరు

వృద్ధాప్య పింఛన్లపై స్పష్టత కరవు

యేళ్లుగా ఎదురుచూస్తున్న వృద్ధులు

రంగారెడ్డి అర్బన్, నవంబరు 16, ప్రభాతవార్త: వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కల్పించాల్సిన పింఛన్ కోసం వృద్ధులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 4,63,857 మందికి కొత్తగా పింఛన్ల మంజూరు చేయడంతో పాటు ఈ నెల 19 నుంచి పింఛన్ల పంపిణీ ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. దీంతో కొత్తగా పింఛన్లు పొందనున్న ఆయా వర్గాల లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అయితే కొత్తగా మంజూరైన పింఛన్ల జాబితాలో వృద్ధాప్య పింఛన్లకు ప్రత్యేక కేటగిరీ లేకపోవడంతో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధుల్లో మాత్రం నిరాశ నెలకొంది.

రంగారెడ్డి జిల్లాలో 30,232 మందికి లబ్ధి....

అందుబాటులో ఉన్న జిల్లా వారీ గణాంకాల ప్రకారం రంగారెడ్డి జిల్లాలో మొత్తం 30,232 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. ఇందులో వితంతువులు 20,249 మంది, దివ్యాంగులు 5,712 మంది, ఒంటరి మహిళలు 2,643 మంది, గీత కార్మికులు 1,505 మంది, చేనేత కార్మికులు 123 మంది ఉన్నారు. ఈ నెల 19 నుంచి కొత్తగా ఎంపికైన లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేపట్టనున్నారు. అయితే ఈ గణాంకాల్లో వృద్ధాప్య పింఛన్లకు సంబంధించిన ప్రత్యేక వివరాలు లేకపోవడం గమనార్హం.

వృద్ధులకు ఎప్పుడు భరోసా?...

వయసు మీద పడటంతో కూలీ పనులు చేసుకునే పరిస్థితి లేక, కుటుంబ సభ్యులపై ఆధారపడుతూ జీవనం సాగిస్తున్న వృద్ధులు అనేకమంది ఉన్నారు. మందులు, వైద్య ఖర్చులు, నిత్యావసరాల కోసం ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రభుత్వం అందించే నెలవారీ పింఛన్ తమకు ఎంతో ఆసరాగా ఉంటుందని వారు భావిస్తున్నారు. అర్హత ఉన్నప్పటికీ కొత్త పింఛన్లు మంజూరు కాకపోవడంతో కొన్నేళ్లుగా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. వృద్ధాప్యంలో కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ నెల 19 నుంచి కొత్తగా ఎంపికైన లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో వృద్ధాప్య పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు కూడా తమకు అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నారు. ఇప్పటికే వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులకు కొత్త పింఛన్లు మంజూరు చేసిన ప్రభుత్వం వృద్ధుల విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. వృద్ధాప్య పింఛన్లకు సంబంధించి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోందనే దానిపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వ ప్రకటన కోసం ఆశగా....

వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వృద్ధులు కోరుతున్నారు.

పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించాలని, కొత్త వృద్ధాప్య పింఛన్ల మంజూరుకు స్పష్టమైన విధివిధానాలు, కాలపరిమితిని ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జీవిత చరమాంకంలో కనీస అవసరాలు తీర్చుకునేందుకు ప్రభుత్వం అందించే పింఛనే తమకు పెద్ద అండగా ఉంటుందని, ఇకనైనా తమ నిరీక్షణకు తెరదించి ఆర్థిక భరోసా కల్పించాలని వృద్ధులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

అర్హులందరికీ ఇస్తాం

-చేయూత పింఛన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో వెనక్కి తగ్గేది లేదని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో సోమవారం నిర్వహించిన చేయూత ఆర్థిక సహాయం మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించాల్సి వస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త పెన్షన్లు పొందాలంటే అనేక ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించే దిశగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారి పేరుతో పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని తెలిపారు. మరో రెండు మూడు రోజుల్లో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని కూడా అమల్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. రేషన్ కార్డులు రాని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉన్నవారికి కార్డులు అందజేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం కనిపిస్తున్న నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలు సహకరించి వనరుల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్ కుమార్, శివారెడ్డిపేట్ పీఏసీఎస్ చైర్మన్ బిల్లపాటి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పారదర్శకంగా

ఓటర్ల జాబితా

వికారాబాద్, ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా, ఓటర్ల జాబితా సక్రమంగా, పారదర్శకంగా రూపొందించేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్సు హాలు నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాలకు సంబంధించి మార్పులు, చేర్పులు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే నిర్ణీత ప్రక్రియ ప్రకారం తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పునఃపరిశీలనకు సంబంధించిన ప్రక్రియ, చేపట్టాల్సిన చర్యలు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. ఒక కుటుంబంలో ఉన్న కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండే విధంగా మార్చుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇంకేమైనా మార్పులు, చేర్పులు ఉంటే తెలియ చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ హాలి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్

వినతులు వినవలె..

ప్రజావాణిలో బారులుతీరిన బాధితులు

రంగారెడ్డి అర్బన్, నవంబరు 16, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు రెండు కీలక అంశాలపై ఫిర్యాదులు అందాయి. హస్తినాపురంలోని అరుణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పేరు మార్పు వ్యవహారంపై ఆసుపత్రి మాజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. దేవేందర్ ఫిర్యాదు చేయగా, ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సర్వీస్ రోడ్డుపై తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని గోరటి వెంకటేశం వినతిపత్రం సమర్పించారు. హస్తినాపురంలోని అరుణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పేరును ఆరూష్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చే క్రమంలో తప్పుడు పత్రాలు సమర్పించి అనుమతులు పొందినట్లు ఆధారాలు ఉన్నాయని డాక్టర్ జి. దేవేందర్ ఆరోపించారు. ఆసుపత్రికి సంబంధించిన షేర్ల క్రయవిక్రయాలు జరుగుతున్నాయని, అదే సమయంలో ఆసుపత్రిపై పలు కోర్టు కేసులు, శాఖాపరమైన విచారణలు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులు, విచారణలు పూర్తయ్యే వరకు ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి ఎలాంటి మార్పులకు అనుమతులు ఇవ్వకూడదని కోరారు. ముఖ్యంగా అదే ప్రాంగణంలో కొత్త అనుమతులు మంజూరు చేయడం, ఆసుపత్రి పేరు, మెడికల్ డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల మార్పులను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతిపత్రంతో పాటు 74 పేజీల ఆధారాలను కలెక్టర్‌కు అందజేశారు. గతంలోనూ 2026 జూన్ 22న ఇదే అంశంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై వీధి దీపాలు, హెచ్చరిక బోర్డులు లేకపోవడం, సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గోరటి వెంకటేశం ఫిర్యాదు చేశారు. రాత్రి వేళల్లో రహదారి చీకటిగా ఉండటంతో వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

బాలలకూ ప్రజావాణి

పాఠశాలల్లో సమస్యలను వివరించిన విద్యార్థులు

మేడ్చల్ కలెక్టరేట్‌లో వినూత్న ప్రయోగం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 16, ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రత్యేక బాలల ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు విచ్చేసి పాఠశాలల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14వతేదీ నుంచి 20వరకు బాలల వారోత్సవాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగానే ఈ సోమవారం బాలల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ మాలతిలు బాలలు అందజేసిన దరఖాస్తులను స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాలలు తమ పాఠశాలల్లో ఉన్న సమస్యలను, అవసరాలను, హక్కులకు సంబంధించిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకువస్తూ 37మంది బాలలు తమ దరఖాస్తులను అందజేశారు. వీటిని జిల్లా సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. ప్రభుత్వం చైల్డ్ కేర్ ఇన్స్‌స్టూషన్స్ (సిసిఐ)లో ఉంటున్న దివ్యాంగ పిల్లలకు, మానసిక వికలాంగుల పిల్లలు నివసిస్తున్న సంస్థల వద్దనే ప్రత్యేక సదరం క్యాంపులు నిర్వహించాలని, దృవీకరణ పత్రాలు మంజూరు చేసి అందజేయాలని, అర్హులైన దివ్యాంగ పిల్లలకు చేయూత పిన్షన్లు అందించాలని వారు కోరారు. పిల్లల ఆరోగ్యంకు సంబంధించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆధార్ నమోదు సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని వారు కోరారు. ఆధార్ నమోదు చేసినప్పటికీ ఆధార్ కార్డులు జనరేట్ కాకపోవటం, ఆధార్ దరఖాస్తులు తిరస్కరణకు గురికావటం జరుగుతుందని, వేలి ముద్రలు సరిగ్గా నమోదు కాక పోవటం వల్ల పలుసార్లు ధరఖాస్తు చేసినా ఆధార్ కార్డులు అందకపోవటం వంటి సమస్యలను వివరించారు. అనాథ పిల్లలకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, అర్హులైన పిల్లలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యకు సంబంధించి పాఠశాలల్లో మౌళిక వసతులు సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన విద్యతో పాటు తాగునీరు, ఆటస్థలాలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. క్రీడలకు సంబంధించిన సమస్యలపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్‌పి కాలనీకి చెందిన విద్యార్థులు తమ పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని కొందరు ఆక్రమించి అక్కడ తమ సామాగ్రిని ఉంచటం వల్ల పిల్లలు ఆటలు ఆడుకునేందుకు ఇబ్బందులు ఎదురువు అవుతున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి, డిఆర్ఓ మాలతికి విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే క్రీడా ప్రాంగణాన్ని పిల్లలకు అందుబాటులోకి తీసుకరావాలని కోరారు. ఇక మిగతా ఫిర్యాదులకు సంబంధించి బాలల భద్రత, విద్యా అవకాశాలు, బాలల హక్కుల పరిరక్షణ, అనాథ, నిరుపేద పిల్లలకు ప్రభుత్వ సహాయం, సంక్షేమ పథకాల అమలు, పిల్లలకు అవసరమైన మౌళిక సదుపాయాలు, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, బాలల అభిప్రాయాలకు ప్రాధాన్యత కల్పించం వంటి అంశాలు ఉన్నాయన్నారు. బాలల సమస్యలు అధికారులు స్పందించి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని, బాలలకు సురక్షితమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ రాజారెడ్డి, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు రాంమోహన్, నాగజయశ్రీ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, చైల్డ్‌కేర్ ఇన్‌స్యూషన్స్ ప్రతినిదులు, విద్యార్థులు (బాలబాలికలు) తదితరులు పాల్గొన్నారు.



వేసవిలో తాగునీటి కొరతరాకుండా

ముందస్తు చర్యలు

రంగారెడ్డి అర్బన్, నవంబరు 16 ప్రభాతవార్త: ఎల్‌నినో ప్రభావంతో రానున్న వేసవిలో జిల్లాలో తాగునీటి కొరత తలెత్తకుండా ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. సోమవారం సంబంధిత శాఖల అధికారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వేసవిలో తాగునీటి సరఫరా, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక శాఖలు, ఉపాధి హామీ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, నీటి సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామాలు, ఆవాసాలను ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట పాత బోర్లకు మరమ్మతులు చేయడంతో పాటు కొత్త బోర్లు వేయడం, ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్లాన్ఏ, ప్లాన్‌బి, ప్లాన్‌సి విధానంలో ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

దామగుండంలో కుక్కలదాడితో జింక మృతి

పూడూరు, నవంబరు 16, ప్రభాతవార్త : పూడూరు మండలం దామగుండం అటవీప్రాంతం నేవీరాడార్ ఏరియాలో కుక్కలదాడితో జింక మృతిచెందింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని దామగుండం నేవీరాడార్ ప్రాంతంలో సోమవారం సాయంత్రం సుమారు 5గంటల ప్రాంతంలో అటవీ జంతువు జింకపై కుక్కలు దాడీ చేస్తుండగా పూడూరు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గుర్తించి అడ్డుతగిలి కుక్కలను పాం ్రదోలారు. అనంతరం అటవీశాఖ అధికారులకు, నేవీ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించలేక పోవడంతో జింక సుమారు రెండు గంటలపాలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడి మృతిచెందింది. దీంతో అటవీ జంతువులకు రక్షణ కల్పించలేని అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు. అటవీ ప్రాంతంలో నేవీరాడార్ స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతంలో జీవించే అటవీ జంతువులకు రక్షణలేకుండా పోతోందని దీనిపై ఉన్నత అధికారులు స్పందించి తగిన చర్యలు తసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



విద్యుత్ సమస్యల సత్వరమే పరిష్కరించాలి

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అదేశం

చేవెళ్ల, నవంబరు16, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని, ఆ తదనంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని, కాలె యాదయ్య సూచించారు. సోమ వారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ అధ్యక్షతలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. అల్లవాడ, చనువెల్లి, పామెన, దుద్దాగు గ్రామాల్లో లోఓల్టేజీ వల్ల విద్యుత్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల సర్వ సభ్య సమావేశం నకు అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు హాజరు కాకపోవడం పట్ల సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళితే పట్టించుకోవడం లేదని వాపోయారు. కాలె యాదయ్య స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలి. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.



మెరుగైన విద్యా సౌకర్యాలను అందించడమే లక్ష్యం

కొడంగల్,నవంబరు 16ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్,కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు సంజీవ్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని టేకులకోడ్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మానానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్దికి మరో మందడుగు పండిందని,అదనపు తరగతి గదుల నిర్మాణంతో విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన విద్యా వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు.విద్యారంగ అభివృద్దికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి,కొడంగల్ పార్టీ నియోజకవర్గ అభివృద్దికి విశేష కృసి చేస్తున్న కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డిలకు గ్రామ ప్రజలు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల ఉపాద్యక్షులు సంతోష్,వర్కింగ్ ప్రసిడెంట్ ఆనంద్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్,గ్రామ సర్పంచ్ రాజు,ఉపసర్పంచ్,వార్డు సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

వనం లక్ష్మీకాంత్ రెడ్డికి అంతర్జాతీయ సేవారత్న అవార్డు అందజేత

చేవెళ్ల, నవంబరు 16, ప్రభాతవార్త : వనం లక్ష్మీకాంత్‌రెడి అంతర్జాతీయ సేవారత్న అవార్డును అందుకున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు, యువ నాయకులు వనం లక్ష్మీకాంత్ రెడ్డికి అంతర్జాతీయ సేవారత్న అవార్డుతో ఘనంగా సత్కారించారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు డా.నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా వనం లక్ష్మీకాంత్ రెడ్డి పురస్కారాన్ని ఆదివారం రాత్రి అదుకున్నారు. సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషనర్, ఢిల్లీ ఎమ్మెల్యే విషెస్ రవిజీ గారి విశిష్ట సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును తీసుకున్నారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుండి సుమారు 500 మంది ప్రముఖ ప్రతినిధులు (డెలిగేట్స్) అవార్డుల వేడుకకు హాజరయ్యారు. అంతర్జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత వనం లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ "సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి, అంతర్జాతీయ సేవారత్న అవార్డును అందించిన బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, కేంద్ర ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

టిప్పర్,ఆటో ఢీ...ఒకరు మృతి.. 5గురికి గాయాలు

కొడంగల్,నవంబరు 16,ప్రభాతవార్త: టిప్పర్,ఆటో ఢీకొన్న సంఘట



ఛట్ పూజలు చేసిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

భక్తి శ్రద్ధలతో ఛట్ పూజలు

శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త:శామీర్‌పేట పెద్ద చెరువులో ఉత్తర భారతీయులు భక్తి శ్రద్ధలతో ఛట్ పూజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం శామీర్‌పేట పెద్ద చెరువుకు పెద్ద ఎత్తున ఉత్తర భారతీయులు చేరుకుని చెరువులో స్నానాలు చేసి ఛట్ పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పాల్గొని ఉత్తరభారతీయులతో కలిసి చెరువులోకి దిగి ఛట్ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ బాబు, జవహర్‌నగర్ డివిజన్ అధ్యక్షులు కమల్, జనరల్ సెక్రటరీ సన్నీ, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘం స్థలంలో
నిర్మాణ అనుమతులు ఇవ్వవద్దు

ఆమనగల్లు,నవంబరు16, ప్రభాతవార్త: ఆమనగల్లు చేనేత సహకార సంఘానికి సంబంధించిన స్థలంలో ఎలాంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేయవద్దని కోరుతూ సోమ వారం పట్టణ చేనేత కార్మికులు, పద్మశాలి యువజన సంఘం ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. చేనేత సహకార సంఘం స్థలాన్ని అధ్యక్షుడు ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా 20 ఏళ్ల లీజుకు కేటాయించారని వారు ఆరోపించారు. సంఘానికి సంబంధించిన స్థలంపై వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం సరికాదని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ
మైనారిటీ కమిటీ అధ్యక్షుడుగా మొహమ్మద్ అజీమ్

చేవెళ్ల, నవంబరు 16, ప్రభాతవార్త :చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అజీమ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చేవెళ్ల మున్సిపల్ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అజీమ్‌కు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య నియామక పత్రాన్ని సోమ వారం చేవెళ్ల కెజిఆర్ గార్డెన్‌లో అందజేశారు. చేవెళ్ల మున్సిపల్ మైనారిటీ కమిటీ ఉపాధ్యక్షులుగా నజీమ్, షరీఫ్,రఫీఖ్, ప్రధాన కార్యదర్శులుగా తాజుద్దీన్, హఫీజ్, సహా కార్యదర్శులుగా షాబుద్దీన్, అహ్మద్ జానీ, సలీం, ఖదీర్, కోశాధికారి ఉమర్, సభ్యులుగా నయీమ్, సలీం, వాజీద్, షబ్బీర్, ఫయాజ్ , రషీద్, రహీం, మున్సిపల్ మైనారిటీ సోషల్ మీడియా ఇంచార్జిగా మసీయొద్దీన్ (చోటు)లను ఎంపిక చేశారు.

రూ.5.37 కోట్లతో అభివృద్ధి పనులకు అనుమతులు

మేడ్చల్, నవంబర్ 16. ప్రభాతవార్త ఃి

మేడ్చల్ సర్కిల్ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుదాంష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సర్కిల్ పరిదిలో 19 డ్రైనేజీ అభివృద్ధి పనులకు సీఎంసీ కమిషనర్ రూ.5.37 కోట్ల అంచనా నిధులకు ప్రత్యేక పరిపాలనా అనుమతులు మంజూరు చేశారని ఆయన తెలిపారు.వీటిలో పాత డ్రైనేజీ వ్యవస్థల పునర్నిర్మాణం, 200 ఎం.ఎం., 300 ఎం.ఎం. వ్యాసంతో ఎస్‌డబ్ల్యుజీ పైప్‌లైన్ల ఏర్పాటు చేయడం, అవసరమైన ప్రాంతాల్లో 450 ఎం.ఎం. ఆర్‌సీసీ పైప్‌లైన్ నిర్మాణం చేపడుతామన్నారు.అదే విదంగా కాలనీలు, ప్రధాన రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రుల పరిసరాల్లో డ్రైనేజీ సమస్యల పనులు చేపట్టనున్నామని, దీంతో ఆయా ప్రాంతాల్లో మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారంతో పాటు పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగు పడనున్నాయని తెలిపారు.

వాసవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

జవహర్‌నగర్: పరిధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ద్వితీయ వార్షికోత్స వ వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకఅభిషేకాలు,పూజలు నిర్వహించగా,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించు కున్నారు.ఈ కార్యక్రమానికి మాజీ మేయర్లు మేకల కావ్య,దొంతగాని శాంఇ కోటేష్ గౌడ్,మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మహిళలు సామూహిక ప్రతం,కుంకుమార్చనలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

మండల టాపర్‌కు ప్రోత్సాహక బహుమతి

దుద్యాల్, నవంబరు 16, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ లైఫ్ ఇన్సూ రెన్స్ వారి మిషన్ 10 కార్యక్రమంలో భాగంగా పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచిన మోనిక రాథోడ్‌కు రూ.10 వేల చెక్కును అందజేశారు.

విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించి, ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం మల్లప్ప, ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్, రమేష్, సుధాకర్ రావు, శ్రీరామ్ కోడంగల్ శాఖ మేనేజర్ సంజీవ్ కుమార్, సిబ్బంది శ్రీనివాస్, రమేష్, నాయకులు రమేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాచ్‌మెన్ హత్యకేసులో బాలనేరస్తుడు అరెస్ట్

-మృతుడి మర్మాంగం కోసిన నిందితుడు

ఘట్‌కేసర్, నవంబరు 16, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అవుషాపూర్‌లో జరిగిన వాచ్‌మెన్ హత్య కేసులో ఘట్‌కేసర్ పోలీసులు బాలనేరస్తుడిని అదుపులోకి తీసుకున్నారు. తన సహ ఉద్యోగి, దూరపు బంధువు అయిన కుంటిగోర్ల శివ (27)ను హత్య చేసిన కేసులో ఒక బాల నేరస్తుడిని సోమవారం అవుషాపూర్‌లో అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితుడు మృతుడిని సిమెంట్ ఇటుకతో ముఖం, తలపై పదే పదే కొట్టి హత్య చేసి ఆతర్వాత కత్తితో మృతుడి మర్మాంగాన్ని కోసినట్లు పోలీసులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా సత్తెనపల్లి యానాది కాల నీకి చెందిన కేసబోయిన శ్రీనివాస్ (17) అవుషాపూర్ జగత్ స్వప్న స్పారిగ్ల్ క్యాస్టిల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. మృతుడు, బాల నేరస్తుడు ఇద్దరూ ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు కాగా జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి అవుషా పూర్‌లోని జగత్ స్వప్న స్పారిగ్ల్ క్యాస్టిల్‌లో రాత్రి వాచ్‌మెన్‌లుగా పని చేస్తున్నారు. డబ్బు విషయంలో వారి మధ్య వివా దాలు తలెత్తాయి. ఆసమయంలో మృతుడు బాల నేరస్తుడిని, అతని తల్లిని దూషించినట్లు తెలిపారు. ఆదివారం మధ్యా హ్నం 12 గంటలకు మద్యం సేవిస్తుండగా ఇద్దరి మధ్య మళ్లీ గొడవ జరిగింది. దీంతో ఆగ్రహించిన బాల నేరస్తుడు మృతుడిని కిందకు తోసి, చంపాలనే ఉద్దేశంతో సిమెంట్ ఇటుకతో ముఖం, తలపై పదే పదే కొట్టాడు. దీంతో మృతుడు అక్కడ కక్కడే మరణించాడు. ఆతర్వాత గదిలో ఉన్న కూరగాయలు కోసే కత్తితో మృతుడి మర్మాంగాన్ని కోశాడు.

ముగిసిన రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ ఖోఖో పోటీలు

..ప్రథమ స్థానంలో నిలిచిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బాలుర, బాలికల (రెండు) జట్లు

శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త: తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ ఖోఖో బాల,బాలికల పోటీలు ముగిశాయి. ఈ పోటీల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బాల, బాలికల ఖోఖో రెండు జట్ల క్రీడాకారులు రాష్ట్రంలోనే ప్రధమస్థానంలో నిలిచి రికార్డు సృష్టిం చారు. తెలంగాణలోని ఉమ్మడి 10జిల్లాల క్రీడా కారులు ఖోఖో పోటీల్లో బాల,బాలికలు పాల్గొ న్నారు. ఈ పోటీల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్లు బాల,బాలికల రెండు టీమ్‌లు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రంలోనే రాణించి ప్రత్యేకతను చాటుకున్నారు. 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్



రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానంలో విజేతగా నిలిచిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బాలుర జట్టు క్రీడాకారుల దృశ్యం



రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానంలో విజేతగా నిలిచిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బాలికల జట్టు క్రీడాకారుల దృశ్యం

అండర్-17బాలబాలికల రాష్ట్ర స్థాయి ఖోఖో పోట ీలు జరిగాయి. ఈ ఖోఖో పోటీలు ఆదివారం రాత్రి వరకు కొనసాగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేత టీమ్‌లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖోఖో బాల,బాలికల జట్లకు క్రీడాకారులకు రాష్ట్ర ఎంపి పిల ఫోరం మాజీ అధ్యక్షులు బి.చంద్రశేఖర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ జి.లక్ష్మికృష్ణారెడ్డి, జి.ప్రణయ్‌కుమార్, మేడ్చల్ జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ అరుణ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుర్రం సత్తిరెడ్డిలు విజేతలకు బహుమతులను అందజేశారు. తెలంగాణలోని ఉమ్మడి 10జిల్లాల నుంచి ఖోఖో క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. దీనిలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్లు రెండు ప్రథమ స్థానంలో రాణించటం పట్ల పలువురు విజేతల క్రీడాకారులను అభినందించారు.

ప్రతి ఇంటిలో ఉసిరి, ప్రతి గుడిలో ఏక బిల్వం..

కీసర, నవంబరు16, ప్రభాతవార్తఃి

ప్రతి ఇంటిలో ఉసిరి చెట్టు ప్రతి గుడిలో బిల్వం చెట్టు ఉండాలని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం కీసరగుట్ట భవానీ రామలింగేశ్వరస్వామి పుణ్యక్షేత్రంలో ఏక బిల్వం, ఉసిరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం మొదటి సోమవారం రామలింగేశ్వరుడిని దర్శించుకుని ఉసిరి, ఏక బిల్వం మొక్కలను నాటడం చాలా సంతోషంగా ఉందన్నారు. మాజీ మంత్రి జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో సరికొత్త హరిత సంకల్పం అనే నినాదంతో ప్రతి ఇంట ఉసిరి ప్రతి గుడిలో ఏక బిల్వం ఉండాలని వారు గొప్ప ఆలోచన విదానంతో రాష్ట్రం అంతా మొ క్కలు నాటడమే ఉద్దేశం మంచి ఆలోచన అన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా కోట్లాది మొక్కలు నాటడమే కాకుండా ఇలాంటి గుడికి ఏక బిల్వం కూడా మొక్కలు నాటుతున్నారన్నారు.

కీసరగుట్ట స్వామి సేవలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

తెలంగాణలోను సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట భవానీ రామలిం గేశ్వస్వామిని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర



కీసరగుట్ట స్వామి వారి సేవలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మల్లారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకమాసం సోమవారం కావడంతో స్వామివారికి సతీసమేతంగా అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అంతకు ముందు ఆలయ వేదపండితులు ఆయనకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

సమగ్ర సర్వే పూర్తయ్యే వరకు ఎన్‌ఓసిలు ఇవ్వరాదు

పెద్దేముల్, నవంబరు 16, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలం మారెపల్లి గ్రామ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 22బైఈబై1లో సమగ్ర సర్వే పూర్తయ్యే వరకు ఎన్‌ఓసిలో ఇవ్వరాదని రైతు దుబ్బల రాంచెందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాంచెందర్ మాట్లాడుతూ బాండెడ్ లేబర్ కింద ప్రభుత్వ తమకు ఒక ఎకరము భూమి (సర్వే నెంబర్ 53)ని ఇచ్చిందని అన్నారు. అట్టి భూమిలో సాగు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. సర్వే నెంబర్ 53 పక్కన సర్వే నెం.22బైఈబై1 గల భూమిని మల్కాపూరం శోభారాణి కొనుగోలు చేసి మైనింగ్ కొసం ఎన్‌ఓసి ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసిందని అన్నారు. సర్వే నెంబర్ 22బై 2బై1 పక్కల గల తమ భూమి సర్వే నెంబర్ 53 నుంచి కొంత భూమిని వారు అక్రమించారని ఆరోపించారు. అట్టి భూమిలో సమగ్ర సర్వే నిర్వహించి అక్రమణలు తొలగించి తమ భూమి తమకు చెందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక వేళ ఎన్‌ఓసి ఇచ్చి ఉంటే దానిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

మైనింగ్ చేయడానికి ఎన్‌ఓసి కోసం దరఖాస్తు చేసుకుంటే అట్టి భూమి చుట్టుపక్కల గల రైతులకు కూడా నోటిసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందరి సమ్మతంతోనే ఎన్‌ఓసి ఇవ్వాలని, లేనిపక్షంలో రైతులందరము కలిసి తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ మేరకు ప్రజావాణిలో పిర్యాదు చేశామని, తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

నిరుపేదలకు చేయూత కొండంత భరోసా

-- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు, నవంబరు 16, ప్రభాతవార్త : నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న చేయూత కొండంత భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో పట్టణానికి చెందిన సుమారు 1100మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ముఖ్య అథితిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 36 వార్డులకు సంబంధించి 1,087మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ఈ నెల 19న అధికారికంగా ప్రారంబించడం జరుగుతుందని, అదే రోజు పింఛన్ లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కానున్నట్లు వివరించారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనిత, మున్సిపల్ కమిషనర్ రాకేష్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన కొనగట్టు ఆలయం

చేవెళ్ల, నవంబరు 16,ప్రభాతవార్త: కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా చేవెళ్లలోని ప్రసిద్ధ కొనగట్టు శివాలయం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆలయంలో భక్తుల రద్దీ ఉదయం నుంచి కొనసాగడంతో పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించు కున్నాయి. భక్తుల శివనామస్మరణతో కొనగట్టు ఆలయ ప్రాంగణం మార్మోగింది. కొందరు భక్తులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, మరికొందరు దీపారాధనలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసరాల్లో అవసరమైన ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దర్శన ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎస్ఐ కోటేశ్వరరావు, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరో ప్రణయ్ బలికాకముందే ప్రభుత్వం మేల్కొనాలి

షాద్‌నగర్, నవంబరు 16,ప్రభాతవార్త: షాద్‌నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ సమీపంలో ప్రభుత్వ బీసీ వసతి గృహ విద్యార్థి ప్రణయ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదకరమని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్యాట జయశ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకుంటున్న పేద విద్యార్థుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, మరో ప్రణయ్ బలికాకముందే అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆధ్యాత్మిక సేవల్లో..మెరిసిన జిల్లెల్ల బాల్ రెడ్డి

నందిగామ, నవంబరు 16, ప్రభాతవార్త :పవిత్ర కార్తికమాసం తోడు సోమవారం కావడంతో నందిగామ మండల కేంద్రంలో ఉన్న శివరామాంజనేయ స్వామి దేవాల యాభివృద్ధికి నందిగామ మండల ఉత్తమ రైతు అవార్డు గ్రహీత, అయ్యప్పస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు జిల్లెల్ల బాల్ రెడ్డి సోమవారం ఆధ్యాత్మిక చింతనతో రూ. 40 వేలు ఆలయ పూజారుల జీతాలకు అందజేశారు. సర్పంచ్ కొమ్ము కృష్ణ మాట్లా డుతూ గుడి,బడి తన రెండు కళ్ళుగా భావిస్తున్నానని అన్నారు.

టిఎస్‌యూటిఎఫ్ షాబాద్ మండల నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నరసింహులు

షాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ అభివృద్ధికి సంఘటితంగా కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. షాబాద్ మండల టీఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నికను సోమవారం ఏకగ్రీవంగా నిర్వహించారు.

రాజ్యాంగ విలువలపై యువతకు అవగాహన కల్పించాలి

షాద్‌నగర్, నవంబరు 16, ప్రభాతవార్త : షాద్‌నగర్‌లో రంగారెడ్డి రూరల్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు విట్యాల నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొండ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి నాగరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 26న దేశవ్యాప్తంగా నిర్వహించే రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు.

పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

షాద్‌నగర్, నవంబరు 16, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజక వర్గంలోని అనారోగ్య బాధితుల వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) 23వ విడతలో 62 మంది లబ్ధిదారులకు రూ.25,07,500 నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, అదేవి

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి లక్ష రూపాయల విరాళం

షాద్‌నగర్, నవంబరు 16, ప్రభాతవార్త : పేద విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించాలనే లక్ష్యంతో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణానికి చిల్కమరి గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి రూ.లక్ష విరాళంగా అందజేశారు. విద్యాభివృద్ధికి ముందుకొచ్చి ఉదారంగా విరాళం అందించిన రవీందర్ రెడ్డిని ఎమ్మెల్యే శంకర్ అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే సంక ల్పంతో చేపట్టిన పాఠశాల నిర్మాణానికి దాతలు, ప్రజాప్రతినిధులు సహకరించడం అభినందనీయమన్నారు.

వివాదస్పందమైన లింగమూర్తుల వాగు.. డీ మార్కింగ్ కోసం అధికారుల సన్నాహాలు

నందిగామ, నవంబరు 16, ప్రభాతవార్త :నందిగామ మండలంలోని వివాదాస్పద లింగమూర్తుల వాగు పరివాహక ప్రాంతం ప్రదేశాన్ని సోమవారం ఇరిగేషన్ డిఈ ప్రతిమ స్థానిక రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ జీవో యాక్ట్ 188 ప్రకా రం ఆక్రమణకు గురైన వాగులు, వంకలను గ్రామపంచాయతీ కాపా డాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.

రూ.6.76 కోట్ల అక్రమాస్తులు!

ఎసిబి వలలో చిక్కిన వాణి ఆస్తుల చిట్టా కలకలం

మొయినాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త: మొయినాబాద్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణి వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకుంటామంటూ భవన యజమానిని బెదిరించి రూ.75 వేల లంచం డిమాండ్ చేసిన కేసులో ఏసీబీకి చిక్కిన ఆమె ఆస్తుల చిట్టా ఇప్పుడు సంచలనం రేపుతోంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై ఏసీబీ అధికారులు చేపట్టిన సోదాల్లో సుమారు రూ.6.76 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించడం చర్చనీయాంశంగా మారింది. మొయినాబాద్ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారిణిగా విధులు నిర్వ హిస్తున్న గుండు వాణి గత సెప్టెంబర్ 30న రూ.75 వేల లంచం కేసులో ఏసీబీ వలకు చిక్కారు. ఓ నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు ఆమె లంచం డిమాండ్ చేయగా, ఆమె తరఫున మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ యలమోని సుదర్శన్ నగదు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టు కున్నారు. ఈ కేసులో ఇద్దరినీ అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచారు.ఈ వ్యవహారంపై తదుపరి దర్యాప్తు చేపట్టిన ఏసీబీ అధికారులు వాణిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేశారు. సోమవారం ఆమె నివాసం, కార్యాలయం, బంధువులు, సన్నిహితులకు సంబంధించిన ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.ఏసీబీ తనిఖీల్లో జడ్చర్ల, పాలకుర్తిలో రెండు ఓపెన్ ప్లాట్లు, అత్తాపూర్‌లో ఓ నివాస ఫ్లాట్‌తో పాటు జీ ప్లస్ టూ భవనం, కోయిల్‌కొండ మండలంలో 1.10 ఎకరాల వ్యవసాయ భూమిని గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.4.25 కోట్లుగా అంచనా వేశారు.ఇక చరాస్తుల విషయానికొస్తే రూ.5.47 లక్షల నగదు, తుల్జా భవానీ వైన్స్ వ్యాపారంలో రూ.50 లక్షల పెట్టుబడులు, రూ.1.30 కోట్ల విలువైన షేర్లు, బ్యాంకు ఖాతాల్లో రూ.7.97 లక్షల నిల్వలు, 175.1 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు రూ.50 లక్షల విలువైన వాహనాలు, రూ.5.10 లక్షల విలువైన గృహోపకరణాలను గుర్తించినట్లు ఏసీబీ వెల్లడించింది.మొత్తంగా గుర్తించిన ఆస్తుల విలువ రూ.6,76,45,738గా అధికారులు అంచనా వేశారు. వీటి మార్కెట్ విలువ ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ఆస్తుల వివరాలపై మరింత లోతుగా పరిశీలన కొనసాగుతోందని సమాచారం.ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ అక్రమ మార్గాల్లో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఆస్తుల మూలాలు, కొనుగోళ్లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, ఆదాయ వనరులపై దృష్టి సారించారు. బంధువులు, సన్నిహితులు, అనుమానిత బినామీల పేర్లపై ఉన్న ఆస్తుల వివరాలను కూడా పరిశీలిస్తున్నారు. ఈ విచారణలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

17న 'గోప' ఉప్పల్ శాఖ నూతన కార్యవర్గం

హైదరాబాద్,నవంబరు 16, ప్రభాతవార్త : గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోప) ఉప్పల్ శాఖ నూతన కార్యవర్గ ఏర్పాటు సమావేశం జరగనుంది. ఉప్పల్, బోడుప్పల్, మేడిపల్లి, చెంగిచెర్ల, ఫిర్జాదిగూడ, ఘట్కేసర్ తదితర పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ సోదరులందరిని ఆహ్వానించారు. గౌడ కులస్తుల ఐక్యత, అభివృద్ధి, సంఘటిత శక్తిని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోప) ఉప్పల్ శాఖ సమావేశం జరగనుంది. ఈనెల 17వ తేదీ, మంగళవారం సాయంత్రం 5 గంటలకు, బోడుప్పల్‌లోని కేశవ్‌నగర్‌లో ఈ సమావేశం జరగనుంది.

పాదుక దర్శనం ఆధ్యాత్మికతకు ప్రతీక

శంషాబాద్, నవంబరు16,ప్రభాతవార్త : పాదుక దర్శనం అనేది కేవలం ఒక ఆచారం కాదని, అది ఆధ్యాత్మికతకు, భక్తికి, వినయానికి ప్రతీక అని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. రామానందాచార్య సంప

భక్తిశ్రద్ధలతో కొత్తూరులో ఛాత్ పూజ వేడుకలు



కొత్తూరు, నవంబర్16, ప్రభాతవార్త: ప్రకృతి ఆరాధనకు, సూర్యభగవానుడి ఉపాసనకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన చత్ మహాపర్వ్ వేడుకలు కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పూజ వేడుకలల్లో పాల్గొని సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ సైతం ఈ వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. చత్ మహాపర్వ్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రకృతి పట్ల కృతజ్ఞతను, సూర్యభగవానుడి పట్ల భక్తివిశ్వాసాలను చాటిచెప్పే మహోన్నత ఆధ్యాత్మిక వేడుక అని పేర్కొన్నారు. సూర్యారాధన ద్వారా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో, విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు సైతం చత్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం మన సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని అన్నారు. నదులు, చెరువులు, జలాశయాల వద్ద ఘాట్‌లను అలంకరించి సూర్యోదయం, సూర్యాస్తమయ సమయాల్లో సూర్యభగవానుడికి అర్ఘ్యం సమర్పించడం ఈ పర్వదినంలోని ప్రత్యేకత అని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మాదారం నర్సింహులు గౌడ్, సోమ్లా నాయక్, జె. శ్రీనివాస్ గౌడ్, సిటీ కేబుల్ వెంకటేష్, శివ చారి, జంగగళ్ల అనిల్, శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

పేద ప్రజలకు సిఎం సహాయనిధి వరం



కేశంపేట నవంబరు 16 ప్రభాతవార్త

నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం 4,66,500 రూపాయలు పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసాఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అనారోగ్య సమస్యలుఎదురైనప్పుడు ఆర్థిక భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారుఅర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్, మంగలిగూడ సర్పంచ్ నరేందర్ రెడ్డి, వేములనర్వ సర్పంచ్ సువర్ణనర్సింలు,సీనియర్ నాయకులు మల్లేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనాథ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు బీమయ్య , కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదూరు రాములు, వార్డు సభ్యులు నర్సింహులు, అంజయ్య, గణేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

-ప్రభుత్వం స్థలాలు ఆక్రమిస్తే చర్యలు : తహసీల్దార్ రాములు

అత్తాపూర్ నవంబరు 16,ప్రభాతవార్త : ప్రభుత్వం స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రాములు పేర్కొన్నారు. సోమవారం మైలార్‌దేవ్‌పల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 156లో అక్రమంగా స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన ఇంటిని రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాములు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల ఆక్రమణలు,అక్రమ నిర్మాణాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీవాణి,జీపీఓ సాంబరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జూదం కేసులో 9 మందిపై కేసు

-- రూ.9.30,620,ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం

చార్మినార్,నవంబరు 16 ప్రభాతవార్త :

వట్టెపల్లిలోని ఓ ఫామ్‌హౌస్‌లో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దాడి జరిపి జూదం ఆడుతున్న ఐదు మందిని ఆదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి 9,30,620 రూపాయలు నగదు,ఆరు సెల్ ఫోన్లు, పేకాట కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కథనం ప్రకారం.....వట్టెపల్లిలోని కెకెకె మాఘర్ ఫామ్‌హౌస్‌లో కొంత మంది గుట్టు చప్పుడు కాకుండ జూదం ఆడుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఫామ్‌హౌస్ దాడి జరిపి వారి వద్ద 9,30,620 రూపాయలు,ఆరు మొబైల్ సెల్‌ఫోన్లు,పేకాటకు సంబంధించిన కార్డులను స్వాధీనం చేసుకున్నారు.దాడి జరిగిన సమయంలో ఐదుగురు పోలీసులకు పట్టుబడ్డారు.నలుగురు తప్పించుకుని పారి పోయారు.తొమ్మిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఫామ్ హౌస్ యజమాని ఖదీర్‌కు అతని సహచరుడు షీలా అలియాస్ సామ్ ద్వారా పది శాతం కమిషన్ చెల్లిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సాహిత్య చర్చలకు వేదికగా ఛాయా సాహిత్యోత్సవం

జూబ్లీహిల్స్, నవంబరు 16, ప్రభాతవార్త:

భిన్న భాషలు, సంస్కృ తులు, సాహిత్య సంప్రదా యాల మధ్య వారధి గా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రెం డు రోజుల పాటు నిర్వహిం చిన ఛాయా సాహిత్యోత్స వం ఆదివారం ఘనంగా ము గిసింది. తెలుగు సాహిత్యా నికి జాతీయ, అంతర్జాతీయ సాహిత్యం తో అనుసంధానం కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఉత్సవంలో దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాలకు చెందిన సుమారు 2 వేల మంది రచయితలు, కవులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు. తొలిరోజు బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ పాన్ ఇండియా సినిమా కాన్సెప్ట్ పెద్ద స్కామ్ అని, భారీ బడ్జెట్ సినిమాలు చిన్న చిత్రాల మనుగడకు ముప్పుగా మారుతున్నాయని అభిప్రాయపడ్డారు. సాహిత్యం మనిషిని సజీవంగా నిలుపుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. రెండో రోజు సోనియా గాంధీ పుస్తకం నేపథ్యంలో రాజ కీయాలు, సామాజిక అనుబంధాలు, పితృస్వామ్యంపై స్త్రీవాద ప్రతిఘ టన, సాహిత్యం -సినిమా సంబంధాలు తదితర అంశాలపై చర్చలు జరిగాయి. సినీ నటుడు తిరువీర్, నటి రోహిణి, టీపీసీసీ ఉపాధ్యక్ష రాలు కోట నీలిమ తదిత రులు పాల్గొన్నారు. రెండు రోజుల్లో పలు పుస్తకాలను ఆవిష్కరించగా, పుస్తక ప్రదర్శన, ఫ్లీ బజార్ ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచాయి. నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన వివేక్ లంకమలను సత్కరించారు. వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి, ఉత్సవ డైరెక్టర్ కె. శ్రీనివాస్, నిర్వాహకులు పాల్గొన్నారు.

2027 జపాన్‌లో జరగనున్న మాస్టర్ గేమ్స్ వెపన్ షూటింగ్‌కు ఏఎస్సై శ్యామల

బేగంపేట నవంబరు 16,ప్రభాతవార్త

2027లో జపాన్ లో జరగనున్న మాస్టర్ గేమ్స్ వెపన్ షూటింగ్‌లో పాల్గొనేందుకు బేగంపేట ట్రాఫిక్ ఏఎస్సై శ్యామలకు డీజీపీ సీ.వీ.ఆనంద్,మల్కాజ్ గిరి సీపీ బి. సుమతిల నుంచి ప్రోత్సాహం లభించినట్లు శ్యామల తెలియజేసింది.వి. శ్యామల ఏఎస్సైగా ఒక వైపు విధులు నిర్వర్తిస్తూనే మరో వైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఇంకో వైపు వివిధ క్రీడల్లో పాల్గొని తన సత్తా చాటుతుంది.జాతీయ స్థాయి క్రీడల్లో సైతం పతకాలు సాధించింది.ఆమె వివిధ రకాల పోటీల్లో పాల్గొని ఇప్పటి వరకు సుమారు 63 (బంగారు, వెండి,రజత) పతకాలను,వివిధ సర్టిఫికెట్లను సాధించింది.7జాతీయ స్థాయి అవార్డులు,రెండు డాక్టరేట్లు సైతం సాధించింది.2027సంవత్సరంలో జపాన్ లో జరగనున్న మాస్టర్ గేమ్స్ వెపన్ షూటింగ్‌లో పాల్గొనేందుకు తనకు ఆర్థిక పరిస్థితులు అడ్డుగా మారడంతో గతంలో డీజీపీ ఆనంద్‌ను కల్సి తన పరిస్థితిని వివరించడంతో స్పందించిన డీజీపీ వాల్టర్ 0.2వెపన్‌ను అందించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానంటూ ఆయన హామీ ఇచ్చి ప్రోత్సహించారని, ఇటీవల మల్కాజ్ గిరి సీపీ బడుగుల సుమతి ని కల్సి తనకు వచ్చిన మెడల్స్‌తో పాటు నంది అవార్డును సైతం చూపించి సీపీ చేతుల మీదుగా నందీ అవార్డును



మల్కాజ్ గిరి సీపీ సుమతి చేతుల మీదుగా నంది అవార్డును అందుకుంటున్న ఏఎస్సై శ్యామల.

అందుకున్నానని,ఇది తనకు ఎంతో సంతోషాన్ని, ప్రోత్సాహాన్ని అందించినట్లైందని శ్యామల తెలియజేసారు.ఈ సందర్భంగా సీపీ సుమతి తనను సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు జపాన్‌లో జరగనున్న మాస్టర్ గేమ్స్‌వెపన్ షూటింగ్ లో పాల్గొనేందుకు తన వంతు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చి ప్రోత్సహించినట్లు శ్యామల తెలియజేసారు.తనకు అన్ని విధాలుగా డీజీపీ,సీపీలు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు.భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధిస్తానని,శ్యామల ఆశాభావం వ్యక్తం చేసారు.తనకు డీజీపీ,సీపీలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు.

గిరిజనుల మధ్య విద్వేషాలు సృష్టించే రాజకీయాలకు స్వస్తి చెప్పాలి : మోతిలాల్ నాయక్

హైదరాబాద్, నవంబర్ 16,ప్రభాతవార్త:

రాష్ట్రంలో గిరిజనుల మధ్యవిద్వేషాలు సృష్టించే రాజకీయాలకు స్వస్తిచెప్పాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొర్ర మోతిలాల్ నాయక్ అన్నారు. ఈమేరకు సోమవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆదివాసీ నాయకుడు మైపత్ అరుణ్ కుమార్ లంబాడీలను తొలగించాలనే అంశంతో లక్ష మందితో డిసెంబర్ 9న చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారని అదేవిధంగా బంజారా జాతికి చెందిన సంజీవ్ నాయక్ లంబాడీలను ఎలా తొలగిస్తారని ప్రశ్నిస్తూ, ఐదు లక్షల మందితో హైదరాబాద్‌లో సభ నిర్వహిస్తామని ప్రకటించారని ఆదివాసికి సంబంధించిన చెంచు రామకృష్ణ చలో మానుకోట డిసెంబర్ 9 న ప్రకటించడంతో గిరిజన సమాజంలో ఆందోళనకు కారణమవుతున్నాయన్నారు.గిరిజనుల మధ్య ఐక్యతను కాపాడాల్సిన నాయకులు, రాజకీయ స్వలాభం కోసం ప్రజలను ఒకరికి వ్యతిరేకంగా మరొకరిని నిలబెట్టడం ఎంతవరకు సమంజసం



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మోతిలాల్‌నాయక్, అరుణ్‌నాయక్ తదితరులు

అని ప్రశ్నించారు. బంజారా జాతి ఆత్మగౌరవాన్ని ఎవరూ తక్కువ చేసి మాట్లాడటానికి మేము అంగీకరించమని అదేవిధంగా ఆదివాసీ గిరిజనుల హక్కులను కూడా తాము గౌరవిస్తామన్నారు. తమ పోరాటం ఏ గిరిజన తెగకు వ్యతిరేకంగా కాదని గిరిజనుల మధ్య విద్వేషాలు సృష్టించే రాజకీయాలకు వ్యతిరేకంగా జరుగుతుందన్నారు. బంజారా దైవం సేవాలాల్ మహారాజ్‌ను కించపరిచేవిధంగా మాట్లాడిన మైపత్ అరుణ్ కుమార్ వెంటనే క్షమాపణ చెప్పాలని లేకుంటే ఆ సభను అడ్డుకుంటాం అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయక్రబాయి, రాజేష్‌నాయక్, వినోద్‌నాయక్, రవినాయక్, రాందాస్ నాయక్, రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వర సహిత అన్నపూర్ణేశ్వరి ఆలయ నిర్మాణానికి విరాళం



వడ్డేపల్లికి విరాళం అందజేస్తున్న రావు కార్తీక్ రావు

కెపిహెచ్‌బి కాలనీ నవంబర్ 16, ప్రభాతవార్త

కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత అన్నపూర్ణేశ్వరి అమ్మ వారి ఆలయ నిర్మాణం సందర్భంగా కూకట్‌పల్లికి చెందిన రావు కార్తీక్ రావు స్వామి, అరుణ్ గురు స్వామి సమక్షంలో ఆలయ నిర్మాణానికి సహాయార్థంగా ఒక లక్ష పదకొండు వేల నూట పదకొండు రూపాయలు విరాళంగా ఆలయ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి అందజేశారు.భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే ఆలయాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం ఎంతో అభినందనీయమని పవిత్రమైన ఈ ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చి ఉదారంగా విరాళం అందించిన రావు కార్తీక్ రావు స్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ దైవకార్యంలో భాగస్వాములవుతూ సమాజానికి ఆధ్యాత్మిక సేవ చేయడం గొప్ప విషయమని భక్తులందరి సహకారంతో ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు.

భక్తులందరిపై భోళాశంకరుడి ఆశీస్సులు ఉండాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



రాజరాజేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కొంపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కొంపల్లి సర్కిల్ పరిధిలోని జయభేరి పార్క్‌లో ఉన్న శ్రీ అన్నపూర్ణ రాజరాజేశ్వర స్వామి దేవాలయం పంచమ వార్షికోత్సవ మహోత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ ఎల్బీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని, ఈ మాసంలో రాజరాజేశ్వర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని పూజలు నిర్వహించడం ఎంతో విశిష్టమైనదన్నారు. భోళాశంకరుడైన రాజరాజేశ్వర స్వామి దివ్య అనుగ్రహాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఆలయ పంచమ వార్షికోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మధుసూదన్‌రావు, గోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, దుర్గారావు, సాయిబాబా, రాజా వెంకటిరెడ్డి, సురేందర్‌రెడ్డి, బిరాదర్, నరేష్‌కుమార్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సాయిబాబా రాజు, మాజీ వైస్‌చైర్మన్ రవీందర్‌రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు పందిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మండల పూజ మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్‌యాదవ్

జూబ్లీహిల్స్, నవంబరు 16, ప్రభాతవార్త:

శ్రీనగర్‌కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలోని అయ్యప్ప స్వామి దేవాలయ మండల పూజ మహోత్సవాలను సోమవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ తన సతీమణి వర్ష యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. డిసెంబరు 27 వరకు ఈ మండల పూజలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 41 రోజులపాటు సువర్ణభూమి దేవలపర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని సైతం ఆయన ప్రారంభించారు. దాదాపు పాతికేళ్లుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సువర్ణభూమి దేవలపర్స్ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములకు ఎమ్మెల్యే దగ్గరుండి వంటలు వడ్డించారు. ఆలయ ఈఓ శ్రీనివాస శర్మ మాట్లాడుతూ మండల పూజమహోత్సవంలో భాగంగా ప్రతి రోజు మహాగణపతి హోమం, పచామృతంతో అభిషేకం, అర్చన, మహాహారతి, స్వాములకు బిక్ష, పడిపూజ, భజన, హరివారాసనం, అల్పాహార వితరణ ఉంటాయన్నారు. డిసెంబరు 6న 108 కలశాలతో అష్టోత్తర కలశాలతో అభిషేకం, 13న గజారోహణ మహోత్సవం, 27న మహాపూర్ణాహుతి, లక్షపుష్పార్చన ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ సిపిరి అర్జున్ యాదవ్, అయ్యప్పస్వామి దేవాలయ ప్రధానార్చకులు శ్రీనివాస్ గురుస్వామి, హర్జిత్‌కౌర్, నర్సింగ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

: బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్



చేయూత పథకం కింద మంజూరైన పెన్షన్ల ప్రొసిడింగ్ ఆర్డర్ కాఫీలను అందజేస్తున్న బహదూర్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్

చార్మినార్,నవంబరు 16 ప్రభాతవార్త :

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బహదూర్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ అన్నారు.జూ పార్కు ఎదురుగా ఉన్న ఖాజా ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో చేయూత పథకం కింద మంజూరైన పెన్షన్ల ప్రొసెడింగ్ ఆర్డర్ కాఫీలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంద జేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.బహదూర్‌పురమండలంపరిధిలోని బహదూర్‌పుర నియోజకవర్గానికి 3941 మందికి,చార్మినార్ నియోజకవర్గంలో 1886 మందికి పెన్షన్లు మంజూరు అయ్యాయి.300మంది లబ్ధిదారులకు పెన్షన్ల ప్రొసిడింగ్ ఆర్డర్ల కాఫీలను అందజేశారు.బహదూర్‌పుర నియోజకవర్గానికి వికలాంగుల పెన్షన్లు 638,వితంతు పెన్షన్లు 2790,సింగిల్ ఉమెన్ మ్యారిడ్ పెన్షన్లు 96,చార్మినార్ నియోజక వర్గానికి వికలాంగుల పెన్షన్లు 302,వితంతు పెన్షన్లు 1340,సింగిల్ ఉమెన్ మ్యారిడ్ పెన్షన్లు 163, అన్ మ్యారిడ్ పెన్షన్లు 81 మంజూరు అయ్యాయని బహదూర్‌పుర మండలం తహసీల్దార్ బాల శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లోకల్ బాడి అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు ఎంఎ గఫార్,హుస్సేన్ పాషా,రెవెన్యూ అధికారులు,సిపాటు పలువురు పాల్గొన్నారు.బహదూర్‌పుర మండలం పరిధిలో 5827 మందికి చేయూత పథకం కింద పెన్షన్లు మంజూరు అయ్యాయి.

లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 16 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో చేయూత కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియను శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ సోమవారం ప్రారంభించారు. సీతాఫలమండీ లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కొత్త పించనుదారులకు మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పద్మా రావు గౌడ్ మాట్లాడుతూ 2014 సంవత్సరానికి ముందు కాలంలో తొలుత సికింద్రాబాద్ నియోజకవర్గంలో చాలీచాలని పింఛన్ల డబ్బులకు కార్యాలయాల చుట్టు తిరుగుతూ దళారీలను ప్రజలు ఆశ్రయిస్తున్నట్లు గుర్తించి తాను ఎం ఎల్ ఏ గా ఎన్నికైన వెంటనే సీతాఫలమండీ లో ఎం ఎల్ ఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, నిత్యం ప్రజలకు అందుబాటులో కార్యాలయం నిలిచేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దాంతో తొలుత 2017 నాటికి సికింద్రాబాద్ పరిధిలో అన్ని రీతులకు చెందిన ఆసరా పించను దారుల సంఖ్య 15,444 కు చేరుకోగా వారిలో సుమారు 7 వేల మంది వితంతువులు, 2 వేల మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు. క్రమంగా



అర్హుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు జరిపి ప్రభుత్వ అధికారుల కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారులు చెప్పుల రిగేలా తిరగాల్సిన అగత్యాన్ని నివారించామని తెలిపారు. పించనర్ల సంఖ్య సుమారు 23 వేలకు తాజాగా చేరిందని తెలిపారు. అర్హులైన అందరికి పించన్లు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెంచిన మొత్తాల్లో పించను డబ్బులు ప్రతి నేలా ఒకటో తేదిన అందించాలని పద్మారావు గౌడ్ మారేడుపల్లి తాసీల్దార్ అసమదుల్లా ఖాన్ , ముషీరాబాద్ తాసీల్దార్ అప్పిక్కట్ల చందన రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,నవంబర్ 16 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం బాలంరాయి లీప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజా పాలనలో అర్హులైన ప్రతి పేదవారి సంక్షేమానికి పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం కాదని, ప్రతి లబ్ధిదారునికి ఆత్మగౌరవం, ఆర్థిక భరోసా అన్నారు.హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పెన్షన్ల పంపిణీలో అర్హులైన లబ్ధిదారులకు త్వరలో వారి వారి ఖాతాల్లో పెన్షన్లు జమ అవుతాయన్నారు. ప్రస్తుతం వితంతు,ఒంటరి మహిళ, వికలాంగులకు చేయూత పత్రాలను అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా దాదాపు 1,500 మందికి చేయూత పెన్షన్



ప్రసంగిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,చిత్రంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల,బానుక నర్మద,ఆర్.డి.సాయిరామ్ తదితరులు

మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. సికింద్రాబాద్ ఆర్.డి.ఓ.సాయిరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద, తహశీల్దార్లు భిక్షపతి (తిరుమలగిరి),పాండు నాయక్ (సికింద్రాబాద్)లతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర ప్రజారోగ్య అదనపు సంచాలకులు డాక్టర్ పద్మజ

నార్సింగి, నవంబర్ 16 ప్రభాతవార్త : దోమల కాటు వలన వచ్చే విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయపు అదనపు సంచాలకులు డాక్టర్ పద్మజ పేర్కొన్నారు. సోమవారం నార్సింగి గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో దోమల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ, లింఫాటిక్ ఫైలేరియాసిస్ నివారణ, నియంత్రణ చర్యలపై ప్రత్యేక సమీక్షా సమావేశంను నిర్వహించారు. దోమల కాటు వలన వచ్చే వ్యాధుల ముందస్తు గుర్తింపు, నిరంతర నిఘా, సకాలంలో నివారణ చర్యలు వంటి అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మజ మాట్లాడుతూ దోమల కాటు వలన వచ్చే విష జ్వరాలతో బాధ పడుతున్న వారిని గుర్తించేందుకు మీ ఇళ్లకు వచ్చే ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని సూచించారు. విష జ్వరాలతో బాధ పడే వారి రక్త నమానాలు సేకరించాలని, దోమల లార్వా వృద్ధి చెందకుండా నిరంతర యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించాలని, వ్యాధులు వేగంగా విస్తరిస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతీ శుక్రవారం డ్



మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగిస్తున్న ఎస్సై

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

మర్పల్లి ,నవంబరు 16, ప్రభాతవార్త: మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్‌గ్రామానికి చెందిన మంజుల, పెద్దాపూర్ గ్రామానికి చెంది అరుణ,కోటమర్పల్లి గ్రామానికి చెందిన మాణిక్‌రెడ్డి,నెలరోజుల క్రితం తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నారు.తమ ఫోన్లు పోయాయని మర్పల్లి పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు.ఈవిషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఎస్సై అబ్దుల్ రహుఫ్ ఎస్ మెచ్ ఓ ఆదేశాల మేరకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సంబంధిత మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయించి సాంకేతిక పరిజ్ఞానంతోవాటిని గుర్తించి మూడు ఫోన్లను స్వాధీనం చేసుకొని సోమవారం నాడు సంబంధిత బాధితులకు మొబైల్ ఫోన్లను అందివ్వడం జరిగిందని ఎస్సై తెలిపారు.

రానున్నరోజుల్లో కాంగ్రెస్ మరింత బలోపేతం

శామీర్‌పేట, నవంబరు 15, ప్రభాతవార్త: లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్‌గాంధీని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి (దేవరయాంజాల్) మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హైటెక్ సిటీ జయ భేరి గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ గిగ్‌వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఆయన మర్యాద పూర్వకంగా కలినట్లు ఆయన తెలిపారు. శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్ గ్రామానికి చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలవటం సంతోషంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందన్నారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

శంషాబాద్, నవంబరు16,ప్రభాతవార్త : పెద్దషాపూర్ గ్రామంలోని బ్రిలియంట్ హైస్కూల్‌లో పెద్దషాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి భద్రత, మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండటం గురించి వివరించారు. మానవ అక్రమ రవాణాను గుర్తించడం, అడ్డుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వ్యక్తిగత భద్రత, సామాజిక బాధ్యతతో పాటు పోలీసులకు సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీసులు విద్యార్థులకు తెలియజేశారు.



అయ్యప్ప స్వామి అన్న ప్రసాదానికి 125 కిలోల బియ్యం అందజేస్తున్న మాజీ ఉపసర్పంచ్ రాయిల శ్రావణ్‌కుమార్ గుప్తా

అయ్యప్ప స్వామి అన్న ప్రసాదానికి విరాళం

కీసర, నవంబరు16, ప్రభాతవార్త: కీసరలోని వరాల అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్నటువంటి నిత్య అన్న ప్రసాద వితరణ కొరకు సోమవారం కీసర మాజీ ఉపసర్పంచ్, సీతరామచంద్రస్వామి ఆల య చైర్మన్ రాయిల శ్రావణ్‌కుమార్ గుప్తా 125 కిలోల బియ్యం, కందాడి ప్రియాంక వెంకట్‌రెడ్డి 21 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ నిత్య అన్న ప్రసాద సేవలో తమవంతు చేయూతనిచ్చిన వారికి, వారి కుటుంబ సభ్యులకు వరాల అయ్యప్పస్వామి కృపతో పాటు ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు, సకల శుభాలు కల గాలని దేవస్థాన చైర్మన్ నల్ల బాల్‌రెడ్డి కోరారు. గురుస్వాములు మొరుగు యాదగిరి, శంకర్ పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తా

దౌల్తాబాద్,నవంబరు 16,ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా సావిత్రి పండరినాథ్ ముదిరాజ్ నియమితులయ్యారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ నియామకం చేపట్టారన్నారు.ఆమె నాయకత్వ లక్షణాలు,సామాజిక సేవపై ఉన్న నిబద్ధతను గుర్తించి ఈ బాధ్య తలు అప్పగించారని,సావిత్రి ముదిరాజ్ గతంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు, 2009, 2018 సంవత్సరాలలో కొడంగల్ నియోజకవర్గం నుండి శాసనసభ స్థానానికి పోటీ చేసిన అనుభవం కలిగి ఉన్నారు. ఈ నియామకం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ..బిసిల సంక్షేమం,హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషిచేస్తానన్నారు.

మరణించినా తిరిగి జీవించాలంటే

అవయవదానం ఒక్కటే మార్గం

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 16, ప్రభాతవార్త: మరణించిన తిరిగి జీవించాలంటే అవయవదానం ఒక్కటే మార్గమనిఅవయవ దాన సంఘం కన్వీనర్ సద్గుణాచారి అన్నారు. ఈ సందర్భంగా అవయవ దాన సంఘంకన్వీనర్ మాట్లాడుతూ 18 నుండి 60 వయస్సు కల్గి శరీర బరువు 45 కిలోల కంటే ఎక్కువ ఉన్నవారు తమ అవయవాలను మరణానంతరం దానం చేయవచ్చని అన్నారు. రక్తాన్ని దానం చేసిన శరీరం 4 రోజుల నుండి 21 రోజులలో రక్తాన్నితిరిగి తయారు చేసుకుంటుందని తెలిపారు. విద్యార్థులు, యువత శరీర అవయవదానంపై అవగాహన కల్గియుండాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో అవయవ దాతల నేషనల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగేంద్ర కుమార్,పాల్గొన్నారు.

రాంపూర్‌లో పగటి పూట చోరీ

తలకొండపల్లి నవంబరు 16,ప్రభాత వార్త:తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో ఆదివారం నాడు మధ్యాహ్నం పగటి పూట దొంగతనం కలకలం రేపింది.గుర్తు తెలియని వ్యక్తులు మాదు తిరుపతిరెడ్డిఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఇంట్లోకి చొరబడి దాదాపు 4 తులాల బంగారం, 15 తులాల పట్ట గొలుసులు మరియు నగదు రూ. 10,000/ అపహరించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలోనే దొంగలు ఈ చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంటికి తిరిగి వచ్చి చూసే సరికి బీరువా పగులగొట్టి ఉండటంతో కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. బంగారు ఆభరణాలు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న తలకొండపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వేలిముద్రల నిపుణులు, క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. పగటి పూటనే చోరీ జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని, దొంగలను త్వరగా పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



చేవెళ్లలో నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు పించన్ పత్రాలను అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, నవంబరు 16, ప్రభాతవార్త :చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు.సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని కె.జి.ఆర్. గార్డెన్‌లో చేవెళ్ల మండలం, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత పించన్లను లబ్ధిదారులకు,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను, ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.18 లక్షల 95 వేల విలువైన చెక్కులను 43 మంది లబ్ధిదారులకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ మండల అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, చేవెళ్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో చేవెళ్ల అర్డిఒ పార్థసింహారెడ్డి, తహసీల్దార్ క్రిష్ణా,చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాయక్, కళ్యాణి యాదగిరి, మాధవి యాది రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్న మాజీ ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్

అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత అందించడమే లక్ష్యం

కీసర, నవంబరు16, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని గోదుమకుంట మాజీ ఎంపిటిసి మంచాల కిరణజ్యోతి ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం గ్రామానికి చెందిన నూతన లబ్ధిదారులు గుల్లాని రాజు, తంటం రమేష్‌లకి వితంతు, దివ్యాంగ, చేనేత కార్మిక పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూతను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన మిగితా లబ్ధిదారులకు విడుతల వారిగా పెన్షన్ మంజూరు పత్రాలు అవుతాయని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని సమాజంలోని పేదలు, వృద్దులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి



మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర, నవంబరు16, ప్రభాతవార్త: నాగారం డివిజన్ 5వ పరిధిలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై దాదాపు రెండేళ్లు గడుస్తున్న ఇప్పటి వరకు కేవలం 30 శాతం పనులు మాత్రమే పూర్తి కావడం పట్ల నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి సోమవారం మల్కాజిగిరి మున్సి పల్ కార్పొరేషన్ కమీషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లి నుంచి కరీంగూడ బౌటర్ రింగ్ రోడ్డు వరకు, నాగారం ఎక్స్ రోడ్ నుంచి యనంపేట్ వరకు, నాగారం పాత విలేజ్ నుంచి జవహర్‌నగర్ వైపు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతిరోజు ఉద్యోగాలకు వెళ్లేవారు, పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, మహిళలు, వృద్దులు, వ్యాపారులు రాకపోకల సమయంలో తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు పనులు అసంపూర్తిగా వదిలేయడం వల్ల వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడటంతో పాటు ప్రజల దైనందిన జీవనం అస్తవ్యస్తంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ప్రజలు రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని, అయినప్పటికి పనుల్లో ఆశించిన పురోగతి లేకపోవడం బాధాకరమన్నారు. అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌కు గడువు విధించి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు విస్తరణ పనులను పూర్తిచేసి నాగారం డివిజన్ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జు శ్రీనివాస్ గౌడ్, బీజేపీ నాయకులు నక్క కిషోర్‌గౌడ్, మెరుగు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లీజ్ ఒప్పందం మాటున మహిళా వ్యాపారికి బెదరింపులు

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 16, ప్రభాతవార్త: లీజ్ ఒప్పందానికి విరుద్ధంగా భారీగా అదనపు డబ్బులు డిమాండ్‌చేస్తూ ప్లాటు యాజమానితో పాటు మరి కొందరు వ్యక్తులు వేధింపులతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నారని వోకాస్‌ఫుడ్ కోర్డు నిర్వహకురాలు హరిత గోగినేని తెలిపారు. పోచారం డివిజన్ జోడిమెట్ల సమీపంలోని హోకాస్ ఫుడ్‌కోర్డు వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యాపారం ప్రారంభం కాకముందే వివాదాలు సృష్టిస్తూ పోర్జరీ అగ్రిమెంటు అంటూ తనపై పోలీసులకు ఫిర్యాదు చేసి తనను వేధింపులకు గురిచేస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై పోలీస్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేసి న్యాయం కోరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు వెల్లడించారు.జోడిమెట్ల సమీపంలోని వరంగల్ జాతీయ రహదారి ప్రక్కన గతంలో వినయ్ కుమార్ నిర్వహించిన రెస్టారెంటు ప్రాంగణంలో ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆకిటి మంజుల, ఆమె కుమారుడు ఆకిటి దివాకర్‌రెడ్డికి చెందిన ప్లాటు నెంబరు 1ను లీజుకు తీసుకున్నానని తెలిపారు. అయితే అధికారిక లీజు డీడ్ చేసేందుకు యజమానులు జాప్యం చేయడంతో తన ఒత్తిడి మేరకు తాత్కాలిక ఒప్పంద పత్రాలు అందించారనితెలిపారు. వాటి ఆధారంగానే జీఎస్టీ నమోదు, ఆహార భద్రత లైసెన్స్ పొందినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి క్రమం తప్పకుండా అద్దె చెల్లిస్తున్నప్పటికీ,



బాధితురాలు

ఒప్పందానికి మించి అదనపు నగదు ఇవ్వాలని ఒత్తిడి, వేధింపులకు పాల్పడుతున్నానని ఆరోపించారు. అలాగే ప్లాట్ నెంబరు 2కు సంబంధించిన ప్రతినిధిగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డితో నిబంధనలప్రకారం ఒప్పందం కుదుర్చున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గతంలో రెస్టారెంటు నిర్వహించిన వినయ్‌కుమార్‌తో పాటు మంజుల, దివాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి కలిసి తాను నకిలీ పత్రాలు సృష్టించి జీఎస్టీ, ఫుడ్ లైసెన్స్ పొందినట్లు పోచారంఐటి కారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆ ఫిర్యాదుపై పోలీసులు తన నుంచి వివరాలు తీసుకున్నారని, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ విషయంలో పోలీస్ కమిషనర్ జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

అక్రమ మట్టి తవ్వకాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి

ఆమనగల్లు,నవంబరు16, ప్రభాతవార్త: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు సాకిబండ తండాలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆమనగల్లు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి డిమాండ్ చేశారు. గ్రామస్థులు అడ్డు చెబుతున్నా తవ్వకాలు చేపట్టడం సరికాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఆమె సోమవారం సాకి బండ తండాలో పర్యటించి మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మట్టి తవ్వకాల వల్ల సమీపంలోని వ్యవసాయ పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. రైతుల



తవ్వకాల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి

ఆవేదనను తెలుసుకున్న గీత ఆచారి మాట్లాడుతూ.. అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతూ రైతుల పొలాలకు నష్టం కలిగించడం సరికాదన్నారు. రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.అక్రమ మట్టి తవ్వకాలపై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు అండగా ఉంటానని, వ్యవసాయ భూములకు నష్టం కలగకుండా అధికారులు తక్షణమే స్పందించి తవ్వకాలను నిలిపివేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బిజేపి జిల్లా కార్యదర్శి గోరటి నర్సింహ్మ, కౌన్సిలర్ సునీత, మాజీ కౌన్సిలర్ పట్టణ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి, బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రవిరాథోడ్, రమేశ్‌నాయక్, గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, లాల్‌సింగ్, బిచ్యనాయక్, గోపినాయక్, శ్రీనునాయక్, రాజేందర్, బాలు తదితరులు ఉన్నారు.

టిఎస్‌యూటిఎఫ్ మాడ్గుల మండల నూతన కమిటీ ఎన్నిక



సంఘానికి సేవలు అందించిన నాయకులకు సత్కారం

మాడ్గుల,నవంబరు16, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) మాడ్గుల మండల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా ఎందేవయ్య, ప్రధాన కార్యదర్శిగా జేపీ నగర్‌కు చెందిన సత్యనారాయణ, కోశాధికారిగా అవురుపల్లికి చెందిన ఆర్. మహేష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.మండల ఉపాధ్యక్షులుగా జి. రామకృష్ణ, మహిళా ఉపాధ్యాయ ప్రతినిధిగా శ్రీలక్ష్మి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా నాగిల్లకు చెందిన ఆనంద్, కోకన్వీనర్‌గా మాడ్గులకు చెందిన యు. రమేష్, ఆడిట్ కమిటీ సభ్యుడిగా కృష్ణమోహన్ ఎన్నికయ్యారు. జిల్లా ప్రతినిధులుగా కె. గణేష్, బాలు నాయక్, కె. లక్ష్మయ్య ఎంపికయ్యారు.మాడ్గుల కాంప్లెక్స్ ఇన్ చార్జిగా భగవత్, ఇర్విన్ కాంప్లెక్స్ ఇన్‌చార్జిగా శంక రయ్య, ఛార్జ్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మండల కార్యదర్శులుగా జయమ్మ, నాగేష్, జంగయ్య, అలివేలు, శ్రీకాంత్, సాయి, లీల, సురేష్ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా గత 20 సంవత్సరాలుగా ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులుగా సేవలందించి పదవీ విరమణ పొందిన నాగేంద్రం, మధుసూదనాచారిలను మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి విద్యా సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు.ఈ ఎన్నికల నిర్వహణలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లేశం పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు.



భూమిపూజ చేస్తున్న చైర్మన్ పత్యనాయక్

ట్రాఫిక్ సేవలను అందుబాటులోకి తేవాలి

ఆమనగల్లు, నవంబరు16, ప్రభాతవార్త: ఆమనగల్లు సర్కిల్ ట్రాఫిక్ కార్యాలయం భవన మరమ్మతులు వెంటనే పూర్తి చేసి సేవలను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ నేనావత్ పత్యనాయక్ అన్నారు. సోమవారం ట్రాఫిక్ కార్యాలయ భవనం పునరుద్ధరణ పనులకు భూమిపూజ చేసి పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఈయన మాట్లాడుతూ ట్రాఫిక్ సర్కిల్ స్టేషన్ మంజూరుతో జాతీయ రహదారితోపాటు పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలను పోచుకోవాలని ఆకాంక్షించారు. ట్రాఫిక్ కార్యాలయ పునరుద్ధరణకు అవసరమైన మున్సిపాలిటీ సేవలనందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, కౌన్సిలర్లు సునీత, కోఆప్షన్ సభ్యులు చక్క అల్లాజీగౌడ్, కండె సీతారాములమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, నాయకులు పూసల సత్యం, సురేష్‌నాయక్, కొండల్‌రెడ్డి, దోని,గుద్దేటి శివ, ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు కోసం సామూహిక సెలవు కోరుతూ వినతి

కుల్కచర్ల,నవంబరు 16,ప్రభాతవార్త:సిపిఎస్ (కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు ఒకరోజు సామూహిక సెలవు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో రామకృష్ణ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు కోరారు. తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టనున్న కార్యక్రమంలో భాగంగా ఒకరోజు సామూహిక సెలవు కోరుతున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి ప్రథమ శ్రేణి న్యాయస్థానము

యాదిలాల్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు అండేకార్‌కు సన్మానం

ఆమనగల్లు,నవంబరు16, ప్రభాతవార్త: తెలంగాణ న్యాయవాదుల సంఘాల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడుగా నియమితులైన ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్‌కు సోమవారం సహచర న్యాయవాదుల నుండి ఘన సన్మానం లభించింది. హైదరాబాదులోని రంగారెడ్డి కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఫెడరేషన్ ఎన్నికలు నిర్వహించగా, ఎన్నికల్లో అండేకార్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈసందర్భంగా ఆమనగల్లు జూనియర్ కోర్టు ఆవరణలో ఆమనగలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పూలమాలలు, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అండేకార్ యాదిలాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, గ్రంథాలయ కార్యదర్శి గణేష్ గౌడ్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి సంతోష్ కుమార్, కార్యవర్గ సభ్యులు సర్దార్ నాయక్, సీనియర్ న్యాయవాదులు ఆమనగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మల్లేపల్లి జగన్, హైకోర్టు న్యాయవాది లింగం గౌడ్, రామచంద్ర రావు, వెంకట్ గౌడ్, దుడ్డు ఆంజనేయులు న్యాయవాదులు రామకృష్ణ, కొప్పు కృష్ణ, పసుపుల మల్లేష్, జగన్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, శేఖర్, బిక్య నాయక్, శ్రీశైలం, శివశంకర్, మహేష్, అజయ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

తలకొండపల్లి నవంబరు 16, ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలో పత్రికా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మండలంలోని పాత్రికేయులందరినీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ, విలేకరుల బాధ్యత, సమాజంలో జర్నలిజం ప్రాధాన్యత గొప్పదని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా పత్రికలు వ్యవహరిస్తున్నాయని, నిజాయితీగా, నిర్భయంగా వార్తలను ప్రజలకు అందించడంలో పాత్రికేయులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రజల గొంతుకగా నిలవడంలో మండల విలేకరులు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. మండల అభివృద్